ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
సోమవారం 28-04-2025
పేజీలు : 8

## రజతోత్సవ మహాసభకు భారీగా తరలిన గులాబీ దండు

సభ మొదలు కాక ముందే తిరుగు ప్రయాణం

అడుగడుగునా ఏరులై పారిన మద్యం

మైనర్లే వాహనాలను అదుపు చేసే వాలంటీర్లు



6

హనుమకొండ /భీమదేవరపల్లి, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి.

హనుమకొండ జిల్లాలో ఏర్పాటుచేసిన బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ కు భారీగా జనాలు తరలివచ్చారు. హనుమకొండ సిద్దిపేట్ ప్రధాన రహదారిపై ఎల్కతుర్తి నుండి గట్ల నర్సింగాపూర్ వరకు వాహనాలు బారులు తీరాయి. సభకు హాజరయ్యే వారు బారులు తీరిన వాహనాలను చూసి ఎల్కతుర్తికి చేరుకోముందుకే మళ్లీ తిరుగు ప్రయాణం చేశారు.

హనుమకొండ జిల్లా ప్రతినిధి
ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి

కాంగ్రెస్ నయవంచక ప్రభుత్వం అని బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కాంగ్రెస్ పై ధ్వజమెత్తారు. వరంగల్ ఎల్కతుర్తి లో నిర్వహించిన రజోతోత్సవ సభ ఫుల్ జోష్ లో సంబరాలు నడుమ ఘనంగా నిర్వహించారు. వరంగల్ చుట్టుపక్కల ఎటు చూసినా 15 కిలోమీటర్ల మేర బిఆర్ఎస్ పార్టీ నాయకులతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి లక్షల మంది బిఆర్ఎస్ రజజోత్సవ సభకు విచ్చేశారు. కళాకారుల ధూంధాం పాటలతో సభ అంత ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ సభ కు రావడంతో ఒక్కసారిగా తెలంగాణ రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు, చప్పట్లతో స్వాగతం పలికారు. కెసిఆర్ జిందాబాద్ రావాలి మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి గా అని నినాదాలు సభ వేదిక మార్మోగాయి. ఈ సమావేశంలో కేసీఆర్ మాటలతో బిఆర్ఎస్ పార్టీ మరో మారు ఉత్తేజితమైంది.

6 లో..

# గులాబీమయమైన ఎల్కతుర్తి



- బీఆర్ఎస్ రజతోత్సవ సభలో జన ప్రభంజనం...
- స్థానిక మాజీ ఎమ్మెల్యే ఉసేత్తని కేసీఆర్
- కాంగ్రెస్ నయవంచక ప్రభుత్వం
- సంక్షేమంలో ఫెయిల్, వ్యవసాయానికి సాగునీళ్లు ఇవ్వక ఫెయిల్
- కరెంటు సరఫరాలో ఫెయిల్
- రైతుబంధులో ఫెయిల్
- విత్తనాల ఎరువుల సరఫరాలో ఫెయిల్

# కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కాగర్ ను వెంటనే నిలిపివేయాలి

**– సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ అధికార ప్రతినిధి బుర్కా బుచ్చిరాములు**



**ఏప్రిల్ 27, కొత్తగూడ ప్రజాజ్యోతి:** చత్తీస్ ఘడ్ – తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గల కర్రెగుట్ట గత నాలుగైదు రోజులుగా యుద్ధ క్షేత్రాన్ని తలపిస్తున్నది. ఈ సరిహద్దు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసి, గిరిజనులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయానక వాతావరణంలో మగ్గిపోతున్నారు. ఇప్పటికీ హెలికాప్టర్స్, డ్రోన్ ల ద్వారా దాదాపు 20 వేల మంది సాయుధ పోలీస్ బలగాలు అక్కడ తిష్ట వేయగా, ప్రతిరోజు ఎన్కౌంటర్స్ జరుగుతున్నాయి.గత రాత్రి నుండి పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో 40 మందికి పైగా మావోయిస్టులు, ఆదివాసీలు హతమైనట్లు ప్రసార,ప్రచార మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయి. ఈ అడవులన్నీ బాంబుల మోతలతో తల్లడిల్లుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని వెంకటాపూర్, వాజేడు, ములుగు ప్రాంతాల్లో నూ వేలాదిగా పోలీసు బలగాలు మోహరించి ఉన్నాయి. కర్రెగుట్ట పై ప్రాంతంలో ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న రెండు బేస్ క్యాంపుల నుండి ఇటు తెలంగాణ, అటు చత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లోని అడవి ప్రాంతాల్లో ముఖ్యంగా ఆదివాసులను వందలాదిగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అమాయకులైన వీరిని కాల్చి చంపి మావోయిస్టులుగా చిత్రించే ప్రమాదం ఉన్నది. కర్రేగుట్ట ప్రాంతం నుండి అన్ని రకాల సాయుధ పోలీస్ బలగాలని వెంటనే ఉపసంహరించాలని, అరెస్టు చేసిన ఆదివాసి గిరిజనులని వదిలిపెట్టాలని, ఆపరేషన్ కగార్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కొత్తగూడ మండలకమిటీ డిమాండ్ చేస్తున్నది. మావోయిస్టులు ఇటీవలి కాలంలో శాంతి చర్చలకు తాము సిద్ధమని పదే పదే ప్రకటిస్తున్నా కేంద్ర ప్రభుత్వం అందుకు అంగీకరించకుండా మొండిగా వ్యవహరిస్తున్నది. పైగా నేడు కర్రేగుట్ట అడవుల్లో ఏనాడు లేని విధంగా నరమేధాన్ని కొనసాగిస్తున్నది. దేశ వ్యాపితంగా మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరపాలని మేధావుల, ప్రజాస్వామిక, ఆలోచనా పరుల నుండి పెద్ద ఎత్తున డిమాండ్ ముందుకొస్తున్న వాస్తవాన్ని ఇప్పటికయినా గుర్తేరిగి చర్చలకుకేంద్రంముందుకురావాలనిమాపార్టీడిమాండ్ చేస్తున్నది.వెంటనేకర్రెగుట్టబేస్క్యాంపులనుఎత్తివేయాలనికోరుతున ఈరోజుజరిగిననిరసనార్యక్రమంలోబూర్కబుచ్చిరాములు,యుగేందర్,సోమయ్య,సురేందర్,ర్సక్కప్రభాకర్, పూర్ణ చందర్,జామ్లు, రాజా, శంకర్, రాంసింగ్,వీరన్న పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- గ్రామ గ్రామాన గులాబీ జెండాల ఆవిష్కరణలు**




**రాయపర్తి ,ఏప్రిల్ 27 ,ప్రజా జ్యోతి:** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారంరాయపర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలోతెలంగాణ కోసమే పుట్టిన పార్టీ. తెలంగాణ కోసం ఉద్యమించిన పార్టీ తెలంగాణను సాధించిన పార్టీపదేండ్లు తెలంగాణను అభివృద్ధి చేసిన పార్టీఉద్యమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో,తెలంగాణే జెండాగా తెలంగాణే ఎజెండాగా నిలిచి గెలిచిన పార్టీ బీఆర్ఎస్.ఆదివారం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఎగురావేసి పార్టీ శ్రేణులకు, ప్రజలకు బీఆర్ఎస్ రజతోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి గ్రామం మాల కాలనీ అధ్యక్షులు బళ్లెం యాదగిరి,ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న వారు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులుమునవత్ నర్సింహా నాయక్, బీఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు లిపరుపాటి శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్ ప్రధాన కార్యదర్శి చందు రామ్, మండల పార్టీ నాయకులు చిన్నల ఉప్పలయ్య, ఎండీ అక్బర్, ఐత కుమార్ గ్రామ యూత్ అధ్యక్షులు చందు సతీష్ యూత్ నాయకులు ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి,పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కారు బేజారు, కారు దిగి కాంగ్రెస్ గూటికి చేరుతున్న నాయకులు

**నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**పార్టీ బలోపేతం కోసం నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి అడుగులు**




**రాయపర్తి, ఏప్రిల్ 27 ,ప్రజా జ్యోతి:** ఆదివారం తొర్రూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాయపర్తి మండలం, కిష్టపురం గ్రామానికి చెందిన,నేతాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు,పలువురు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాల పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకీ చేరుతున్న వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి.బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గిర్క అశోక్, కెమ్మడి రమేష్, కొట్టం సంపత్,కొట్టం రామ్ రెడ్డి,గిరుకత్తుల హరీష్, కెమ్మిడి అరవింద్,జంపాల యాకయ్య, గుజ్జ మహేష్,చెవురబోయిన రాజు,ఎర్ర వెంకన్నలు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి,మరియు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమల పట్ల ఆకర్షితులమై నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి గారి ఆధ్వర్యంలో పార్టీలో చేరీన్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమల పట్ల ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు, నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి పనిచేస్తున్నారని, రానున్న స్థానిక సంస్థల ఏన్నికలలో అందరం కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గంలోని అన్ని స్థానాలనూ కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రారంభించిందని,నాయకులు అందరూ ప్రజా ప్రభుత్వం చేపడుతున

# దేవుని దయతో 'మాకుల' జాతర విజయవంతం

**- సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు**

**- ఆలయ ఈఓ కలకోట వేణుగోపాల్‌లి**



**మరిపెడ,ఏప్రిల్27(ప్రజాజ్యోతి):**కోరిన కోర్కెలు తీర్చిభక్తుల కొంగు బంగారంగా భాసిల్లుతున్న శ్రీ మాకుల శ్రీ వేంకటేశ్వరస్వామి జాతర దేవుని దయతో విజయవంతమైందని మాకుల వేంకటేశ్వరస్వామి దేవస్థాన ఈఓ కలకోట వేణుగోపాల్ అన్నారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ జాతరను అందరి సహాయ సహకారాలతో విజయవంతంచేయగలిగామని,జాతరఏర్పాట్లు,నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నాయన్నారు.విధి నిర్వహణలో సహకరించిన పోలీస్,మున్సిపల్, రెవెన్యూ,ఆరోగ్య,విద్యుత్ తదితర శాఖల అధికారులు,సిబ్బందితో పాటు పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆయా శాఖల అధికారులు,సిబ్బంది,పూజారులు సమన్వయంతో పని చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జారత విజయవంతం చేశారని తెలిపారు.జాతర విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రజతోత్సవ సభకు భారీగా తరలి వెళ్ళిన గులాబి సైన్యం

**- గ్రామ గ్రామాల నుంచి కదిలిన గులాబి దండు**

**- గులాబీమయమైన ఊరూవాడా**



**కోడకండ్లరూరల్,ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):** గులాబీ జాతరకు ఊరూవాడా జాతరాల కనిపించింది.హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం అట్టహాసంగా జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ జాతరకు లక్షలాదిగా అన్నివర్గాల ప్రజలు తరలివెళ్లారు.రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ రజతోత్సవ జోష్ ఒక రేంజ్ లో కనిపించింది. కేసీఆర్ కటౌట్లు, ఫ్లెక్సీలతో పల్లెలు, పట్టణాలు గులాబీ వర్ణం పులుముకున్నాయి. కూడళ్లన్నీ గులాబీ వర్ణపు వెలుగుల్లో కాంతులిల్లాయి.రా ష్ట్రంలో ఎక్కడికెళ్లినా గులాబీ జాతరపై ఆసక్తికర చర్చ జరిగింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రసంగంపై యావత్తు తెలంగాణ ప్రజానీకం ఉత్కంఠగా ఎదురు చూశారు.బీఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా ఆదివారం ఉదయం ముఖ్యకూడళ్లు, చౌరస్తాల్లోము స్తాబుచేసిన జెండా గద్దెల వద్ద గులాబీ జెండాను కోడకండ్ల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిందే రామోజీ రావు ఆవిష్కరించారు. గులాబీ కండువాలు ధరించి వాడవాడలా ర్యాలీలు తీశారు. అనంతరం గులాబీ జెండాలు, ఫ్లెక్సీలతో అలంకరించిన వాహనాల్లో ఎల్కతుర్తి సభకు బయలుదేరి వెళ్లారు.జనగామ జిల్లా కోడకండ్ల మండలం నుంచి 21 గ్రామ పంచాయతీల నుంచి ప్రజలు, కార్యకర్తలు,కేసీఆర్‌పై గౌరవం, ఇంటిపార్టీపై అభిమానంతో రైతులు, సాధారణ ప్రజలు ఎందరో సభకు బయలుదేరి వెళ్లారు.తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27న టీఆర్ఎస్ ఏర్పాటైంది. కేసీఆర్ నాయకత్వంలో అలుపెరుగని ఉద్యమంతో తెలంగాణ రాష్ట్రం సాధించింది. పదేండ్ల సుపరిపాలనతో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపింది. ఆ తర్వాత బీఆర్ఎస్‌గా మారింది. బీఆర్ఎస్ ప్రస్థానంలో ప్రస్తుతం కీలక సందర్భం వచ్చింది. 14 ఏండ్ల ఉద్యమం, పదేండ్ల సుపరిపాలన, 16 నెలల సమర్థ ప్రతిపక్ష పాత్ర.. అన్నింటి మేళవింపుగా బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ ఎల్కతుర్తిలో ఘనంగా జరగగా బీఆర్ఎస్ ప్రస్థానంలో కీలకమైన ఈ మహాసభకు పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అదేనుసారం కోడకండ్ల మండలంలోని 21 గ్రామపంచాయతీ అయిన కోడకండ్ల,రామవరం, పాకాల, ఎడునూతుల,రంగాపురం, నర్సింగా పురం,రెగుల,హక్యా తండా, కడగుట్ట తండా, జిబి తండా, నిలిబండ తండా, ఎంసీ తండా,సిఎం తండా,రామన్నగూడెం, బోడోనికుంట తండా, పెద్దా బాయి తండా, లక్ష్మకపల్లి, మొండ్రాయి, గిర్ని తండా, రామేశ్వరం,పోలకొండ గ్రామాల నుంచి 25000 మంది గులాబి శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున బోలోరాలు,డిసియం లు, కార్లు ,ఆటోలు, బస్సులలో సభకు భారీగా తరలి వేళ్లి విజయవంతం చేశారు.

# చెల్పూర్ లో ఘనంగా బిఆర్ఎస్ రజితోత్సవ వేడుకలు

**– జెండా ఎగురవేసిన గ్రామ శాఖ అధ్యక్షులు అల్లూరి.శ్రీనివాస్**

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 27:** బిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల ఆవిర్భావ రజితోత్సవ వేడుకలను పురస్కరించుకొని చెల్పూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లూరి.శ్రీనివాస్‌లి మాజీ ప్రజాప్రతినిధులు, తెలంగాణ ఉద్యమ నాయకులు, కార్యకర్తలు ప్రజల సమక్షంలో పార్టీ జెండాను ఎగరవేశారులి ఈ సందర్భంగా చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి.మధుసూదన్ రావు,మాజీఎంపీటీసీచెన్నూరి.రమాదేవిమధూకర్మాట్లాడుతూగు లో జెండాతెలంగాణ ప్రజలకు అండ అని అన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కారు చీకట్లో నరకం అనుభవిస్తున్న ప్రజలు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పాతాళ లోకానికి పాతి పెట్టడమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యంమని అన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ రాందాస్.రాజు మాజీ ప్రజాప్రతినిధులు దాసరి.రవీందర్ ఎండి.రజియా,కళ్లెపూ.రవీందర్దాసరి.సంపత్పిన్నింటి.శ్రీనివాస రావు తెలంగాణ ఉద్యమ నాయకులు కోల.రవీందర్ గౌడ్ పొన్నం.రమేష్ దొగ్గేల.సుధాకర్ దొగ్గేల.దేవేందర్ పార్టీ నాయకులులి బొప్పనపల్లి.రాజయ్య, చెన్నూరి.రమేష్, శ్రీనివాసరావు,ఆటోలంబడి.శీను,అల్లూరి.కుమార్,ముల్కనూరి.య ాదగిరి, కేటీఆర్ యువసేన నాయకులులి పిన్నింటి.మణిదీప్



రావు యువజన నాయకులు గౌడ శ్రీను, దుప్పటి.ప్రవీణ్, చెన్నూరి.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.రజితోత్సవ సభకు బయలుదేరిన నాయకులు బీఆర్ఎస్ రజతోత్సవ ఛలో వరంగల్ సభకు చెల్పూర్ 3వ వార్డు గ్రామ మహిళలు ప్రజలు కార్యకర్తలు పార్టీ నాయకులు చెల్పూర్ మాజీ ఎంపీటీసీ చెన్నూరి.రమాదేవిలమధుకర్టిఆర్ఎస్పార్టీనాయకులుచెన్నూరి.ర మేష్,బామర్లపల్లి.కుమార్,ఆర్ల.శంకర్,వులిరావు.సమ్మయ్య,చెన్నూ రి.వెంకటరమణ,కూరాకుల.ప్రశాంత్ నర్సయ్య, రాజు, రాజయ్య, రవిచంద్ర, సురేష్, శ్రీకాంత్ భరత్ రాజు తదితరుల ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు .

# ప్లాటినం జూబ్లీ హై స్కూల్ లో ఘనంగా 'ద మూవింగ్ మార్వెల్స్'



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):** నగరంలోని అబ్బని కుంటలోని ప్లాటినం జూబ్లీ హై స్కూల్లో (ఆగ ఖాన్ ఎడ్యుకేషన్ సర్వీస్ ఇండియా సంస్థ వారి ఆధ్వర్యంలో) ఆదివారం "ద మూవింగ్ మార్వెల్స్" (వీల్స్, వింగ్స్ అండ్ వండర్స్) అనే వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పి.టి. ఏ. మెంబర్ డా. స్పందన పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వీరితో పాటు పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం పేరెంట్స్ పాల్గొన్నారు. ప్లాటినం జూబ్లీ హై స్కూల్ ప్రిన్సిపల్ జగదీష్ పెచే మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పూర్వకాలం నుండి నేటి వరకు ఉన్నటువంటి వివిధ రకాల రవాణా వ్యవస్థ దాని యొక్క చరిత్రను తెలుసుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమం ముఖ్యంగా ప్రీ- ప్రైమరీ, ప్రైమరీ ఏజ్ గ్రూప్స్ 4 నుండి 12 సంవత్సరాల వయసు వారిని ఉద్దేశించి నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. షో స్టాపర్స్ వివిధ రకాల ప్రదర్శనలు జరిపారు. పప్పెట్ షో, సెల్ఫీ జోన్, మ్యూజిక్ అండ్ మూమెంట్, ఎక్స్ప్లోరింగ్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మెన్షిప్, ఎంగేజింగ్ ఆక్టివిటీస్ ఫర్ చిల్డ్రన్, రీడ్ అలోవెడ్, ఫన్ ఫెర్ గేమ్స్, జాలి రైడ్స్ మొదలగునవి ప్రదర్శించారు. ఏటిఎల్ విద్యార్థులు వెల్కమ్ నోట్ సెన్సార్ ను ఉపయోగించి తయారు చేశారు.రవాణా వ్యవస్థను మూడు విభాగాలుగా ప్రదర్శించారు. రోడ్ రవాణా విభాగంలో ఎమర్జెన్సీ సర్వీసెస్ , పబ్లిక్ ట్రాన్స్పోర్ట్, జీప్స్, ఎలక్ట్రిక్ సోలార్ కార్స్, ఎడ్ల బండ్లు, గుర్రపు స్వారి, ఎలక్ట్రిక్ కార్స్ ప్రదర్శించారు.ఎయిర్ వేస్ విభాగంలో ఏరోప్లేన్, హెలికాప్టర్, హ్యాండ్ గ్లైడర్, హాట్ ఎయిర్ బెలూన్, పారాచూట్, విద్యార్థులు క్రూ మెంబర్స్ గా పాల్గొన్నారు.సముద్ర మార్గ రవాణాలో యాచ్ బోట్స్ , టక్ బోట్స్, కృ షిప్స్ , కార్గో షిప్ మొదలగునవి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఉత్తం చటర్జీ, సెక్షన్ హెడ్స్ పర్వీన్ సుల్తానా, అఫ్రా, ఉపాధ్యాయ బృందం, అడ్మిన్ విభాగం బృందం, విద్యార్థిని విద్యార్థులు, పేరెంట్స్ సుమారుగా 550 మంది పాల్గొని రవాణా వ్యవస్థ ఎలా ఉందో కనులకు కట్టినట్లుగా తిలకించామని, సంబరమాశ్చర్యాలను వ్యక్తపరిచారు.




# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలి వెళ్లిన కార్యకర్తలు

**టేకుమట్ల ఏప్రిల్ 27 ప్రజాజ్యోతి న్యూస్:** బిఆర్ఎస్ 25 వ ఆవిర్భావ సందర్భంగా టేకుమట్ల మండలంలోని ప్రతి గ్రామం లో జెండా ఎగరవేసి చలో వరంగల్ ఎల్కతుర్తి లో టిఆర్ఎస్ 25వ ఆవిర్భావ రజతోత్సవ సభకు వాహనాలల్లో వందలాది మంది కార్యకర్తలు బయలుదేరినారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్ జెండా ఊపి ప్రారంభించినారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని కెసిఆర్ 10 సంవత్సరాల పరిపాలనలో ప్రజలకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత కెసిఆర్ కె దక్కుతుందని అన్నారు.రైతులను రాజులను చేయాలనే ఉద్దేశంతో రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ, వ్యవసాయానికి ఉచిత కరెంటు పథకాలు అందించిన ఘనత కేసిఆర్ అని అన్నారు.ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్న



ఎన్నికలల్లో చెప్పిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయక మాయ మాటలు కల్లబొల్లి మాటలు చెపుతూ కాలము గడుపుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్తార అన్నారు.రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని గులాబీ జెండా తెలంగాణ ప్రజల అండ అని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, ఆది రఘు, పోతనవేణి ఐలయ్య, కొలిపాక రాజయ్య, బందెల నరేష్, వెంకటేశ్వర్ రెడ్డి,నేరెళ్ల శ్రీనివాస్,నల్లబెల్లి రవీందర్,రామకృష్ణ,బోనాల సతీష్,ఎండి అఫ్జల్,తదితరులు పాలుగోన్నారు.

# బారాస సభకు భారీగా తరలిన గులాబీ శ్రేణులు

**వెంకటాపురం,ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండలం బిఆర్ఎస్ పార్టీ



వరంగల్ ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు మండలంలోని బారాస శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.గులాబీ పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి నరసింహమూర్తి,మండల అధ్యక్షులు గంప రాంబాబు ఆధ్వర్యంలో వెంకటాపురం పట్టణంలోని శివాలయం నుండి నాయకులు,కార్యకర్తలు భాజా,భజంత్రీలతో భారి ఊరేగింపుగా బయలుదేరి ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో నూతనంగా నిర్మించిన పార్టీ దిమ్మ వద్దకు చేరుకొని ఆర్ఎస్ జెండానుఎగరవేశారు.జైతెలంగాణ,జైకేసీఆర్అంటూపెద్దఎత్తుననినాదాలు చేశారరి.మండలంలోని18పంచాయతీలనుండి కార్లు,బస్సులు,టాటామ్యాజిక్ ల్లో వందలాది కార్యకర్తలతో ర్యాలీగా బయలుదేరి వరంగల్ సభకు వెళ్లారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్నాయకులు వేల్పురి లక్ష్మీనారాయణ,జాగరశాంతమూర్తి,జాగరశివాజీ,ముడుంబా శ్రీనివాస్,అధికార ప్రతినిధి డర్రా దామోదర్,మాజీ సర్పంచ్ లు,కార్యకర్తలు,మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

# కోటగుళ్ళు దేవాలయానికి వెండి నందుల బహుకరణ

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 27:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం




కోటగుళ్లు దేవాలయానికి పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని 8 ఇంక్లైన్ కాలనీకి చెందిన ఓసి త్రీ లో సింగరేణి ఉద్యోగి గా పనిచేస్తున్న పున్నబోయిన కుమారస్వామి, లావణ్య, వేల్పుల గట్టయ్య లక్ష్మి, ఆదిత్య, ప్రణవి, దంపతులు ఆదివారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని వెండి నందులను బహుకరించారు. మొదట ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. రుద్రాభిషేకం అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయానికి వెండి నందులను బహుకరించిన దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# ఉగ్రవాదులను మట్టి కల్పించాలి

**ఆత్మకూరు లో గ్రామ పంచాయితీ ఉద్యోగుల కొవ్వత్తుల ర్యాలీ**

**ఆత్మకూరు, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):**అమాయకులైన హిందువులను మతం గుర్తించి మరీ..




హతమార్చిన ఉగ్రవాదులను మట్టి కల్పించాలని తెలంగాణ స్టేట్ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అడ్వైజర్ పోరెడ్డి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు లో గ్రామ పంచాయితీ ఉద్యోగుల కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. తెలంగాణ స్టేట్ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగ రవీందర్, తెలంగాణ స్టేట్ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ పిలుపుమేరకు పహాల్గం నందు జరిగిన ఉగ్రవాదుల దాడిలో హిందువులను చంపినందుకు నిరసనగా ఆదివారం ఆత్మకూర్ మండలం లో కొవ్వత్తుల ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అడ్వైజర్ పోరెడ్డి మల్లారెడ్డి, రాష్ట్ర ఆర్గనైజర్ వడ్డేపల్లి రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు మడిపల్లి కుమారస్వామి, ఆత్మకూరు మండల అధ్యక్షులు నరేష్, జనరల్ సెక్రెటరీ రామచందర్, సెక్రటరీ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి రాజు, గ్రామపంచాయతీ ఉద్యోగులు సారంగం రాజు, నరసింహస్వామి, బాబు, అశోక్, రాజు, ప్రసన్న, పూలమ్మ, ప్రమీల, ఆత్మకూరు నీరుకుల్లా పెద్దాపూర్ కామారం గూడెప్పాడు గ్రామాల సిబ్బంది పాల్గొన్నారు.

# కాశ్మీర్ మహాల్గం లో హిందు వుల పై ఉగ్ర దాడికి నిరసన

**పాలకుర్తి, ఏప్రిల్ 27/ ప్రజా జ్యోతి :** పహల్గామ్‌లో హిందువులపై జరిగిన ఉగ్రదాడికి నిరసనగా మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చార గొండ్ల ప్రసాద్ తో కాల్నాల్ డాక్టర్ బిక్షపతి మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు గంట రవీందర్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం క్రొవత్తులతో నిరసన వ్యక్తం చేశారు అనంతరం వారు మాట్లా డుతూ పహల్గామ్ ఉగ్రదాడి మన సమాజాన్ని కదిలించేసిన విషాదకర ఘటన. పర్యాటకు లపై జరిగిన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని,దేశ భద్రత, శాంతి పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి. మేము బాధితుల కుటుంబా లకు ప్రభుత్వం ఈ దాడి వెనుక ఉన్న దుర్మార్గులను



తీవ్రంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు దాడి లో ప్రాణాలు కోల్పోయిన అమాయక ప్రజల ఆదుకోవాలని తెలిపారు. ఉగ్రవాదాన్ని నివారించి దేశ భద్రతను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి తమ్మి రాంబాబు, వనమాల శ్రీనివాస్, చిక్కుడు రాములు, ఉమ్మడి అశోక్, కమ్మగాని శ్రీకాంత్, మారం రవి, రాపాక విజయ్, తండా మల్లయ్య, పన్నీరు సమ్మయ్య, ఉమ్మడి రాజుల సాంబయ్య, భువనగిరి కృష్ణమూర్తి, డాక్టర్ యాక సోమయ్య, ఎడవల్లి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులంతా కులమత విభేదాలు లేకుండా పోరాడుదాం

**నర్సంపేట, ప్రజాజ్యోతి:** నర్సంపేట మున్సిపాలిటీ కార్మికులంతా పాలకులు ప్రేరేపిస్తున్న కుల మత తత్వాలు వ్యతిరేకంగా కార్మికులంతా శ్రమజీవులంతా పోరాడుదామని జిల్లా అధ్యక్షులు ఎండి మా మాషుక్ ఉన్నారు. వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి సర్కార్ సామ్రాజ్యవాదం బహుళ జాతి కంపెనీలకు



దాసోహం అంటూ అనేక సంవత్సరాలుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చి వేసి చట్టాలను తీసుకువచ్చింది దీని మూలంగా ఎంతో మంది కార్మికులు అమరత్వం పొంది సాధించుకున్న కార్మిక వర్గ హక్కులను కాలరాశి వేయడం జరుగుతుంది దీనికి తోడుగా హిందుత్వం పేరుతో దేశంలో మైనార్టీలపై దళితులపై ఆదివాసులపై దాడులు చేస్తూ హత్యలు చేస్తూ దేశాన్ని భయాందోళనకు గురి చేస్తున్నారు అలాగే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి తీసుకు వస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను రైతు వ్యతిరేక చట్టాలను తూచా తప్పకుండా అమలు చేస్తూ కార్మిక వ్యతిరేక రైతు వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారు అందుకే చికాగో అమరవీరుల రక్తంతో ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్న కార్మిక వర్గం మే ఒకటోవా తేదీ ప్రపంచ కార్మికులారా ఏకం కండి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప అంటూ నిడదీస్తూ మరింత బలమైన పోరాటాలను కొనసాగించి వారి త్యాగాలతో సాధించుకున్న హక్కులను కాపాడుకొనుటకు కార్మిక కర్షక ఐక్యతతో ముందుకు సాగుతూ మే 1 న 139 వ మే డే ను మరింత ఉత్సవ పూరితంగా ఘనంగా జరుపుకొని కార్మిక ఐక్యతను చాటి చెప్పాలని కార్మిక వర్గానికి మున్సిపల్ కార్మికులకు పిలుపును ఇవ్వడం జరిగింది.

# అన్నదానం మహాదానం అన్నదాత సుఖీభవ

**పాలకుర్తి ఏప్రిల్ 27/ ప్రజా జ్యోతి :** అన్నదానం మహాదానం అన్నదాత సుఖీభవ అన్నదానం యొక్క గొప్పతనాన్ని ఆకలి అయిన వారికి తెలుస్తుందని ఆదివారం మండల కేంద్రంలో అమావాస్య సందర్భంగా అమావాస్య అన్న ప్రసాద వితరణ కమిటీ ఆధ్వ ర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం అన్న ప్రసాదం దాతలుగా మారం శ్రీనివాస్,



అల్లాడి వెంకటే శ్వర్లు,నంగు నూరు మధు, రామగిరి నాగరాజు,మంతెన విద్యా సాగర్, పూస్నూరి రాము,ల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం గొప్పదని అన్న దానం కేవలం ఆహారాన్ని అందించడం కాదు, ఇది ఒక గొప్ప పుణ్యకార్యమని,అన్న దానం ద్వారా, మనం ఇతరులకు సహాయం చేసినప్పుడు, మనకు ఒక గొప్ప సంతృప్తి లభిస్తుందని అన్నదానం చేయడం ద్వారా, మన గత కర్మలను తొలగించవచ్చని, అన్నదానం స్వీకరించిన వారిఆశీర్వాదాలు మన జీవితంలో సాను కూలతను తీసుకువ స్తాయి అన్నదానం ద్వారా, ఇతరులకు ఆహారం అందించడం ద్వారా,వారికి జీవితాన్నిచ్చే అవకాశం లభిస్తుందన్నారు. ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్,ఆవిరినేని పోతన రావు,అల్లాడి వాసవి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# అనంతారంలో చలివేంద్రం ప్రారంభం

**గుండాల, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):** గుండాల మండలం అనంతారం గ్రామంలో టెక్నో విండోస్ కంపెనీ మరియు వడ్ల కాంట యజమాని ఎడ్ల దిలీప్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గుండాల నుండి అనంతారం వెళ్ళే దారిలో ఎండల తీవ్రత పెరుగుతున్న క్రమంలో ప్రయాణీకుల ధాహర్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఎడ్ల మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ -2, 11వ ర్యాంకర్ గుర్రం సాయికృష్ణ రెడ్డి, గ్రామస్తులు ఎడ్ల రాజశేఖర్ రెడ్డి, గుర్రం మహేందర్ రెడ్డి, కన్నెబోయిన రాజు,




ఇట్టబోయిన నరసింహా, నాగబండి సత్తయ్య మరియు ఇతర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంవత్సరీకానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు

**గణపురం (ప్రజాజ్యోతి ఏప్రిల్ 27:** మండల కేంద్రానికి చెందిన మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ సతీమణి లీల గత సంవత్సరం మృతిచెందగా ఆదివారం నిర్వహిస్తున్న సంవత్సరీక కార్యక్రమానికి గణపురం మండల కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా లీల చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, గణపురం సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా, దోమల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు సిఐ సురేష్‌ను కలిసిన ప్రజా సంఘాల నాయకులు

**ములుగజిల్లా ప్రతినిధి(ప్రజాజ్యోతి):** ములుగు సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సురేష్ ను ఆదివారం సాయంత్రం వివిధ ప్రజా సంఘాల నాయకులు కలిశారు. ఈ సందర్భంగా సిఐ సురేష్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాప కుడు బొమ్మకంటి రమేష్ వర్మ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బొచ్చు సమ్మయ్య,నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నక్క రాజు, డివైఎఫ్ఐ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు కలువల రవీందర్,ఎమ్మార్పీఎస్ నాయకులు ల్యాదళ్ల అశోక్,కుర్రి దినకర్,రొంటాల జనార్ధన్,చిన్న అశోక్ తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులుగా సోదా

**పరకాల, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి:** మహారాష్ట్రలోని నాగపూర్ లో జరిగిన ఆల్ ఇండియా సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ జాతీయస్థాయి ఎన్నికల్లో ఆల్ ఇండియా సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులుగా సోదా రామకృష్ణ వాల్మీకి ఎన్నికైనారు. ఆల్ ఇండియా ఉపాధ్యక్షులుగా నియమించిన జాతీయ అధ్యక్షులు చరణ్ సింగ్ ఠాగూర్, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ పర్ చా తదితరులు పాల్గొన్నారు.



# రజతోత్సవ సభకు కదిలిన బిఆర్ఎస్ నాయకులు

**పరకాల, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి:** పరకాల పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.అనంతరం ఎల్కతుర్తిలో జరుగుతున్న రజతోత్సవ మహాసభకు బయల్దేరిన వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గులాబీమయమైన ఎల్కతుర్తి

**బీఆర్ఎస్ రజతోత్సవ సభలో జన ప్రభంజనం...**

**స్థానిక మాజీ ఎమ్మెల్యే ఉసేత్తని కేసీఆర్**

**కాంగ్రెస్ నయవంచక ప్రభుత్వం**

**సంక్షేమంలో ఫెయిల్, వ్యవసాయానికి సాగునీళ్లు ఇవ్వక ఫెయిల్,**

**కరెంటు సరఫరాలో ఫెయిల్,**

**రైతుబంధులో ఫెయిల్ ,**

**విత్తనాల ఎరువుల సరఫరాలో ఫెయిల్**





హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి

కాంగ్రెస్ నయవంచక ప్రభుత్వం అని బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కాంగ్రెస్ పై ధ్వజమెత్తారు. వరంగల్ ఎల్కతుర్తి లో నిర్వహించిన రజోతోత్సవ సభ ఫుల్ జోష్ లో సంబరాలు నడుమ ఘనంగా నిర్వహించారు. వరంగల్ చుట్టుపక్కల ఎటు చూసినా 15 కిలోమీటర్ల మేర బిఆర్ఎస్ పార్టీ నాయకులతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి లక్షల మంది బిఆర్ఎస్ రజజోత్సవ సభకు విచ్చేశారు. కళాకారుల ధూంధాం పాటలతో సభ అంత ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ సభ కు రావడంతో ఒక్కసారిగా తెలంగాణ రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు, చప్పట్లతో స్వాగతం పలికారు. కెసిఆర్ జిందాబాద్ రావాలి మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి గా అని నినాదాలు సభ వేదిక మార్మోగాయి. ఈ సమావేశంలో కేసీఆర్ మాటలతో బిఆర్ఎస్ పార్టీ మరో మారు ఉత్తేజితమైంది. మొదట పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించిన కేసీఆర్. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నయవంచక ప్రభుత్వం అని, సంక్షేమంలో ఫెయిల్, మంచినీళ్లలో ఫెయిల్, వ్యవసాయానికి సాగునీళ్లు ఇవ్వక ఫెయిల్, కరెంటు సరఫరాలో ఫెయిల్, రైతుబంధులో ఫెయిల్ ,విత్తనాల ఎరువుల సరఫరాలో ఫెయిల్. అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై స్థాయిలో మండిపడ్డారు. ప్రజలు మనకు అధికారం ఇస్తే.. ఎక్కడో ఉన్న తెలంగాణను చాలా ముందకు తీసుకెళ్లిపోయాం.. పదేళ్లలో అద్భుతమైన పనులు చేసి చూపించాం.. ఎన్నో రంగాల్లో తెలంగాణను నంబర్‌వన్ చేశాం.బీఆర్ఎస్ హయాంలో చెరువుల నిండా నీళ్లు.. రికార్డుస్థాయిలో పంటలు పండించాం అని పేర్కొన్నారు. కన్నతల్లిని, జన్మభూమిని మించినది మరొకటి ఉండదు.. స్వరాష్ట్రం సాధించాలని.. నేను ఒక్కడిగా బయల్దేరి తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించా అని ఉద్యమ సమయంలో ఎందరో ఉద్యమ కారులు ముందుకు వచ్చి తెలంగాణను సాధించుకున్న సంఘటనను గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో ఉన్న దేవుళ్ల అందరిపైనా ఒట్టు వేశారు. తెలంగాణను నిండా ముంచారని విమర్శించారు. మహిళలే ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వద్దని అంటున్నారని. మాట్లాడితే కేసీఆర్‌పై నిందలు వేస్తున్నారు. ఆశపడి కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు. మమ్మల్ని ఎవరూ నమ్మడంలేదు.. అప్పు పుట్టడం లేదని.. ఇప్పుడు కాంగ్రెస్‌వాళ్లు అంటున్నారు.తెలంగాణ ఆర్థిక పరిస్థితిని దెబ్బతీశారు. పరిపాలన చేయడంరాక రాష్ట్రాన్ని ఆగమాగం చేశారు. నా కళ్లముందే తెలంగాణ ఇలా కావడం నాకు దుఃఖం కలిగిస్తోంది. బీఆర్ఎస్ హయాంలో భూముల ధరలు ఎలా ఉండేవి భూముల ధరలు ఎక్కడికి పోయాయి. ఎందుకు కొనుక్కోవడంలేదు. ఒక్క ఏడాదిలో ఇంతలా మారిపోతుందా ఆవేదన తెలిపారు. కాంగ్రెస్ ను ప్రజలు ఎవరు నమ్మడం లేదని, మనందరం రాబోయే ఎన్నికల్లో మన సత్తా చాటాలని పిలుపునిచ్చారు. సభ నిర్వహణలో కీలకపాత్ర పోషించిన పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, తక్కెళ్ళపల్లి రవీందర్ రావు లకు, సభ నిర్వాహణకు భూములు ఇచ్చి సహకరించిన రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ ,ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు , మాజీ చైర్మన్లు రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.








## రజతోత్సవ మహాసభకు భారీగా తరలిన గులాబీ దండు

**సభ మొదలు కాక ముందే తిరుగు ప్రయాణం**

**అడుగడుగునా ఏరులై పారిన మద్యం**

**మైనర్లే వాహనాలను అదుపు చేసే వాలంటీర్లు**



**హనుమకొండ /భీమదేవరపల్లి, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి.**

హనుమకొండ జిల్లాలో ఏర్పాటుచేసిన బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ కు భారీగా జనాలు తరలివచ్చారు. హనుమకొండ సిద్దిపేట్ ప్రధాన రహదారిపై ఎల్కతుర్తి నుండి గట్ల నర్సింగాపూర్ వరకు వాహనాలు బారులు తీరాయి. సభకు హాజరయ్యే వారు బారులు తీరిన వాహనాలను చూసి ఎల్కతుర్తికి చేరుకోముందుకే మళ్లీ తిరుగు ప్రయాణం చేశారు. సభకు జనాన్ని తరలించిన నాయకులకు తప్పని డబ్బుల తిప్పలు ఇస్తానని తీసుకొని వచ్చి ఇంత తక్కువ ఇస్తారా అని కొందరు, ఇంకా డబ్బులు ఇవ్వలేదు అని మరికొందరు, ఇంకా ఎప్పుడు ఇస్తావు అని ఇంకొందరు, ఆ బస్సు వాళ్లకు ఇంత ఇస్తున్నారు. మాకు తక్కువ ఇస్తున్నావు అని మరికొందరు, డబ్బుల పంపిణీ విషయంలో బి ఆర్ఎస్ నాయకులతో గొడవకు దిగిన జనం . సభ స్థలంలో రద్దీ ప్రదేశాలలో వాలంటీర్ల ఏర్పాట్లపై సభకు వచ్చిన చాలామంది ముక్కున వేలేసుకున్నంత పనైంది. సభలో వాలంటీర్లు గాని నియమించింది వాహనాల మళ్లింపులో కీలక పాత్ర పోషించింది 10వ తరగతి చదివే విద్యార్థులు వాలంటీర్లుగా ఉండటం చూసిన వారు పిల్లలను రోడ్డుపైన పెడితే ఏదైనా ప్రమాదాలు జరిగితే ఎలా అంటూ ప్రశ్నించ సాగారు. పిల్లలు అంత రద్దీలో మేము వాలంటీర్లం అని చెప్పుకుని ద్విచక్ర వాహనాలపై విన్యాసాలు చేస్తున్నారు. భావితరాలపై కాస్త కూడా శ్రద్ధ లేకుండా వ్యవహరిస్తున్నారని మరికొందరు మండిపడుతున్నారు. మద్యం తాగేందుకే సభకు వచ్చారా అన్నట్టుగా ఉంది సభకు తరలిన జనం పరిస్థితి. పార్కింగ్ స్థలాల్లో ముల్కనూర్ నుంచి ఎల్కతుర్తి వరకు పంట చేన్లలో ఉన్న చెట్ల కింద మొత్తం మద్యం సీసాలు పెట్టుకొని వన భోజనాలను తలపించే విధంగా మద్యం తాగడానికి చూసి ఏదో దావత్ కు వచ్చినట్టుంది అనే విధంగా మద్యం ప్రియులు మద్యపానం సేవించారు.



